క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ వేణుగోపాలరావు

కొత్తూరు: మే 13 తేదీన జరగనున్న ఎన్నికలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించాలని స్థానిక సీఐ ఆర్.వేణుగోపాలరావు కోరారు. మండలంలోని నీలకంఠాపురంలో ఆదివారం రాత్రి ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఎస్ఐ అహమ్మద్ ఉన్నారు.

పక్కాగా వాహన తనిఖీలు



వాహనాల తనిఖీలను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర

పొందూరు: ఎన్నికలు సమీపిస్తుండటంతో వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర అన్నారు. పొందూరు, రాపాక కూడలి, ఎరుకుపేట జంక్షన్ వద్ద ఆదివారం చేపట్టిన జరుగుతున్న వాహన తనిఖీలను పరిశీలించారు. ఫ్లెయింగ్ స్క్వాడ్ అధికారులు, చెక్‌పోస్టు తనిఖీ అధికారులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మద్యం, నగదు, ఆభరణాలు తదితర వస్తువుల రవాణా జరగకుండా చూడాలని ఆదేశించారు. ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దన్నారు.

600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



కొత్తూరులో స్వాధీనం చేసుకున్న సామగ్రితో పోలీసులు

మెళియాపుట్టి: మండలంలోని కొత్తూరు గ్రామంలోని సారా తయారీ స్థావరాలపై కేంద్ర బలగాలు, పాతపట్నం సీఐ నల్లి సాయి, మెళియాపుట్టి ఎస్సై రాజేష్, సెబ్ సిబ్బంది ఆదివారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. గిరిజన గ్రామాల్లో దాడులు నిర్వహించి సారా తయారీపై ఉక్కుపాదం మోపుతున్నట్లు సెబ్ సిబ్బంది తెలిపారు. అనంతరం కొత్తూరు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు లొంగవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. పాతపట్నం, మెళియాపుట్టి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

11 బైక్‌లు సీజ్



రెల్లి వీధిలో రికార్డులు లేని బైక్‌లపై ఆరా తీస్తున్న సీఐ ప్రసాదరావు

సారవకోట: మండల కేంద్రంలో రికార్డులు లేని 11 బైక్‌లు సీజ్ చేసినట్లు నరసన్నపేట సీఐ ప్రసాదరావు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం కార్డన్ సెర్చ్ చేపట్టారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమతులు లేని నగదు, మద్యం అక్రమ నిల్వలపై దాడులు నిర్వహించి వాటిని సీజ్ చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్ఐ అప్పారావు ఉన్నారు.

అన్నసమారాధన



కురింపేటలో అన్నసమారాధన నిర్వహిస్తున్న గ్రామస్తులు

బూర్జ: మండలంలోని బూర్జ గ్రామ పంచాయతీ పరిధిలో గల చిన్నకురింపేటలో శ్రీరామనవమి నవరాత్రులలో భాగంగా ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. కె.కె.రాజపురం, పీఎల్‌దేవిపేట, టీఆర్ రాజుపేట, కురిమిపేట తదితర గ్రామాల భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

నరసన్నపేట: స్థానిక ఎస్ఏఆర్ కల్యాణ మండపంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు వైఎస్సార్‌సీపీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



కొత్తూరు: పాలకొండ రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ



బూర్జ: హనుమయ్యపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల నాయకులు



పాతపట్నం: శివశంకర్ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

- పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి

ప్రచార పర్వం

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని ఆల్తి గిరిజన పంచాయతీ పరిధి తామరగూడ, నాయుడుగూడ, కల్లంగూడ, రేంగూడతోపాటు పలు గిరిజన గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. గిరిజనుల కోసం సీఎం జగన్ అమలు చేసిన పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలన్నారు. ఈ నెల 22న ఎమ్మెల్యేగా తాను నామినేషన్ వేస్తున్నందున ఈ కార్యక్రమానికి ప్రతీ గిరిజన గ్రామం నుంచి మద్దతుగా బయలుదేరి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పార్టీ సీనియర్ నాయకుడు కలమట రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

బూర్జ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అన్నారు. మండలంలోని కాళపర్తి పంచాయతీ పరిధిలోని హనుమయ్యపేట, చలికాం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా స్పీకర్ తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తి నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక సర్పంచ్ బిర్లంగి వరహాలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయి..

పాతపట్నం: అభివృద్ధి, సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ విజయానికి నాంది అని పార్టీ నాయకులు సవిరిగాన కృష్ణారావు, టంకాల సుధ, ఎంపీటీసీ పోలాకి రేణుక అన్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని శివశంకర్ కాలనీ 1, 2 వీధులు, శివాజీనగర్‌లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

సంక్షేమ సారథి సీఎం జగన్..

కొత్తూరు: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి సీఎంగా గెలిపించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ ఓటర్లను కోరారు. కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ పరిధి ఆఫీషయల్ కాలనీ, పాలకొండ రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపించాలని కోరారు. గ్రామ సచివాలయ మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, ఎద్దు ప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: నాయుడు గూడలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గిరిజనులను కోరుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అభివృద్ధికి చిరునామా చీడిపూడి

జనాభా: 2,123 మంది డీబీటీ: రూ.8,55,26,773 నాన్ డీబీటీ: రూ.2,10,16,775

- రూ. కోటి పైన నిధులు వెచ్చించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన

ఊరు మారింది



విలేజ్ హెల్త్ క్లినిక్

సారవకోట: అభివృద్ధికి చిరునామాగా మండలంలోని చీడిపూడి సచివాలయం నిలిచింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని రకాల ప్రభుత్వ సేవలు గ్రామంలోనే అందుతున్నాయి. సచివాలయం, ఆర్‌బీకే, హెల్ క్లినిక్ సెంట్, రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు ఈ సచివాలయ పరిధిలోని ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చెందిందని ఆనందం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులు ఇలా..

- రూ.21 లక్షలతో సచివాలయ భవనం నిర్మాణం.
- రూ.21 లక్షలతో రైతు భరోసా కేంద్రం.
- రూ.18 లక్షలతో వైఎస్సార్ విలేజ్ క్లినిక్ కేంద్రం.
- రూ.8 లక్షలతో రక్షణ గోడ నిర్మించారు.
- రూ.13.5 లక్షలతో పలు వీధుల్లో మురుగు నీటి కాలువల ఏర్పాటు.
- రూ.20 లక్షలతో పలు వీధుల్లో సీసీ రోడ్లు నిర్మాణం.
- రూ.24 లక్షలతో నాడు-నేడు ద్వారా పాఠశాల అభివృద్ధి.

సంక్షేమ పథకాల లబ్ధి ఇలా..

చీడిపూడి పంచాయతీలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయి. 284 మందికి పింఛన్లు, 147 మందికి వైఎస్సార్ చేయూత, 166 మందికి అమ్మ ఒడి, 12 మందికి జగనన్న చేదోడు, 248 మందికి రైతు భరోసా, ముగ్గురికి వాహన మిత్ర, ఇద్దరికి ఈబీసీ నేస్తం, ముగ్గురికి వైఎస్సార్ బీమా, ముగ్గురికి వైఎస్సార్ కల్యాణమస్తు తదితర సంక్షేమ పథకాలు అందించారు.



రైతు భరోసా కేంద్రం



నాడు నేడుతో అభివృద్ధి చేసిన ప్రాథమిక పాఠశాల



గ్రామ సచివాలయ భవనం

రెడ్డి శాంతి నామినేషన్‌కు తరలిరావాలి



కొత్తూరు: కొత్తగూడలో నినాదాలు చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయణ, గిరిజనులు



కొత్తూరు: గూనభద్ర ఆర్ఆర్ కాలనీలో నామినేషన్‌కు తరలిరావాలని కోరుతున్న సర్పంచ్ సాదుబాబు

కొత్తూరు: పాతపట్నం నియోజవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్డి శాంతి ఈ నెల 22 తేదీన నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ గిరిజనులను కోరారు. మండలంలోని కాకుగూడ, గొట్టిపల్లి, అడ్డంగి గిరిజన పంచాయతీల్లోని పలు గూడల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధి కోసం అమలు చేసిన పథకాలను వివరించారు. నియోజవర్గం కోసం ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి నామినేషన్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యర్లంకి ధర్మారావు, నాగేంద్ర, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

గూనభద్ర ఆపోజిట్ ఆర్ఆర్ కాలనీలో..

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్డి శాంతి సోమవారం నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమంలో గూనభద్ర ఆపోజిట్ ఆర్ఆర్ కాలనీ ప్రజలు పాల్గొనాలని సర్పంచ్ పెదకోట సాదుబాబు కోరారు. ఫ్యాన్ గుర్తు కోటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

విజయవంతం చేయాలి..

కొత్తూరు: పాతపట్నం నియోజవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రెడ్డి శాంతి నామినేషన్‌ను విజయవంతం చేయాలని గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, కొత్తూరు సర్పంచ్ పడాల లక్ష్మణరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ గోగుల వరప్రసాదరావు నాయుడు కోరారు. కొత్తూరులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆనందరావు మాట్లుడుతూ నామినేషన్‌కు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, రెడ్డి శాంతి నిగెలిపించాలని కోరారు.



హిరమండలం: రెల్లివలస గ్రామస్తులతో వైఎస్సార్‌సీపీ నాయకులు

నామినేషన్‌కు తరలిరండి

హిరమండలం: పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్డి శాంతి నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ కోరారు. ఆదివారం సాయంత్రం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నామినేషన్ కార్యక్రమానికి ఆహ్వానించారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



పాతపట్నం: ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు



పొందూరు: వావిలపల్లిపేట మోడల్ స్కూల్లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పొందూరు: మండలంలోని వావిలపల్లిపేట మోడల్ స్కూల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 21 మంది గైర్హాజరయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్ తెలిపారు. మొత్తం 271 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 250 మంది హాజరైనట్లు తెలిపారు.

11 మంది గైర్హాజరు..

బూర్జ: మండలంలోని ఓ.వి పేట ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్షలకు 272 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు తెలియజేశారు. 2024- 25 విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారా 283 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు.

39 మంది గైర్హాజరు..

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు పరీక్ష నిర్వహించారు. 328మంది విద్యార్థులకు 289 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ రత్నకుమారి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



తీవ్రంగా గాయపడిన శిమ్మయ్య

సారవకోట: మండలంలోని అంగూరు గ్రామానికి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జలుమూరు మండలం దరివాడ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దరివాడ గ్రామానికి చెందిన పొన్నాన శిమ్మయ్య, చిన్నాల లక్ష్మణరావు చల్లవానిపేట నుంచి సారవకోట వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. సారవకోట వైపు నుంచి చల్లవానిపేట వైపు వెళ్తున్న గుర్తుతెలియని కారు వీరి బైక్‌ను ఢీకొంది. యువకులు వెంటనే కారును వెంబడించినా ఫలితం లేకపోయింది. గాయాలపాలైన వారిని 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయణ

కొత్తూరు: మండలంలోని కారిగూడ గిరిజన పంచాయతీ పరిధిలో గల శ్రీరాములుగూడ, చింతమానుగూడ గిరిజన గ్రామాలకు చెందిన 35 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరాయి.

పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు పార్టీ కండువాలు వేసి పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో పవక నూకరాజు, సవర వెంకటరమణ, సవర జ్యోతయ్య, సవర బాబూరావు, సవర బుద్దయ్య, సవర ప్రసాదరావు, పెద గోపాల్, సవర కృష్ణ, సవర ఆనందరావు, ముఖలింగం, సవర అప్పారావు, ఆనందరావు, సవర దాలయ్యతోపాటు పలు కుటుంబాలు చేరారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. సర్పంచ్ సవర లోది, ఉప సర్పంచ్ సింహాద్రి, మాజీ సర్పంచ్ అప్పారావు, ఓంద్రుజోల సర్పంచ్ గంధవరపు నాగేంద్ర, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

సందడిగా సామూహిక ఉపనయనాలు



సామూహిక ఉపనయనాల్లో పాల్గొన్న కళింగ వైశ్యులు

నరసన్నపేట: స్థానిక సత్యనారాయణ స్వామి ఆలయంలో కళింగ వైశ్యుల సామూహిక ఉపనయనాల కార్యక్రమం ఆదివారం సందడిగా జరిగింది. శ్రీకూర్మాం గ్రామానికి చెందిన శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో 95 మంది యువకులు ఉపనయనాలు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు కాశీ విశ్వనాథరాజు, వెంకన్న రాజు, నాగరాజు, వారణాశి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



సత్సంగంలో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని రొట్టవలస శ్రీరామానందాశ్రమం వ్యవస్థాపకుడు తొత్తడి వెంకటరమణస్వామి అన్నారు. ఆశ్రమంలో ఆదివారం సత్సంగం నిర్వహించారు. ఆశ్రమం ఆధ్వర్యంలో స్తోత్ర పారాయణం, పుస్తకపఠనం హనుమాన్‌చాలీసా పారాయణం, ఆధ్యాత్మిక గేయాల ఆలాపాన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.